# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 03 ఫిబ్రవరి 2025

Digital Edition




## మరో పది రోజుల్లో
## పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

ప్రజా గొంతుక డెస్క్ పంచాయతీ ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 15 లోపే ఈ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే ఛాన్స్ ఉందని చెప్పారు.కులగణనపై ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందింది. ఈ నెల 4న అసెంబ్లీలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు. రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకున్న తర్వాత ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి తొలి వారంలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని రేవంత్ సర్కార్ యోచిస్తోంది.పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని పొంగులేటి హెచ్చరిచారు. అలాగే రాష్ట్రంలో అర్హులందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. రెండు లేదా మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని చెప్పారు

## హనుమకొండలో
## గర్జించిన బిసిలు

ప్రజా గొంతుక డెస్క్ బిసిలుజనాభా 60 శాతానికి పైగా ఉన్నా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వివక్ష నేటికీ కొనసాగుతోందని పలువురు జాతీయ, రాష్ట్ర ఉద్యమ నాయకులు ధ్వజమెత్తారు.హనుమకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన బిసి రాజకీయ యుద్ధభేరి సభ దద్దరిల్లింది. వందకు పైగా గల బిసి కులాలు ఎంఎల్సి తీన్మార్ మల్లన్న సారధ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటా కోసం గర్జించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా విశిష్ట అతిథిగా రాజ్యసభ సభ్యుడు, బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యుడు విల్సన్, బిసి మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎంఎల్ఏసి బస్వరాజు సారయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు, మాజీ ఎంఎల్ఏసి పూల రవీందర్, జమాతే ఇస్లామి రాష్ట్ర అధ్యక్షుడు ఎంకేఎం జాఫర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణాగౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు



## ట్రంప్ కి దెబ్బకి దెబ్బ..



ప్రజా గొంతుక డెస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు కెనడా, మెక్సికో దేశాలు షాకిచ్చాయి. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి సంచలన నిర్ణయాలు తీసుకుంటూ డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా పాలన సాగిస్తున్నారు.పలు దేశాల దిగుమతులపై పన్నుల భారాన్ని పెంచుతామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో కెనడా, మెక్సికో దేశాల దిగుమతులపై 25శాతం సుంకం విధించే ఆర్డర్లపై ట్రంప్ సంతకం చేశారు. ట్రంప్ నిర్ణయం పట్ల కెనడా, మెక్సికో దేశాలు ఆగ్రహంతో ఉన్నాయి. ఈ క్రమంలో ట్రంప్ కు కెనడా బిగ్ షాకిచ్చింది.

## గురుకులాల్లో ప్రవేశాలు..
## దరఖాస్తుల గడువు పొడిగింపు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. అయితే ఈ గడువును ఫిబ్రవరి 6వ తేదీ వరకు పొడిగించారు.



## అక్షింతలకు ఓట్లు వేద్దామా..
## అభివృద్ధికి ఓటు వేద్దామా



ప్రజా గొంతుక డెస్క్ నిధుల కేటాయింపులో తెలంగాణను తీవ్ర నిర్లక్ష్యం చేశారు అని మంత్రి సీతక్క అన్నారు. కేంద్ర మంత్రులు, ప్రధాని వద్దకు ఎన్ని సార్లు వెళ్ళినా చివరకు మొండి చేయి చూపారు.కాంగ్రెస్ ఉన్న నిధులతో అభివృద్ధి సంక్షేమం చేస్తుంది. బీజేపీ వాళ్ళు కేవలం అయోధ్య నుంచి అక్షింతలు పంచడం తప్ప అభివృద్ధి కి నిధులు ఇవ్వడం లేదు. విభజన చట్టం లోని హామీలు మూడు సార్లు అధికారం లోని వచ్చిన అమలు చేయలేదు. మేము ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. అక్షింతలకు ఓట్లు వేద్దామా.. అభివృద్ధికి ఓటు వేద్దామ ప్రజలు ఆలోచించాలి. తెలంగాణకు ఇప్పటికైనా నిధులు కేటాయించాలి అని మంత్రి సీతక్క డిమాండ్ చేసారు.

## బీజేపీ గెలుపు.
## ఢిల్లీకి మలుపు..



ప్రజా గొంతుక డెస్క్ అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఆమ్ ఆద్మీ పార్టీని కూకటి వేళ్లతో పెకిలించి వేయాల్సిన సమయం వచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు.సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూఆడంబరాలకు, అవినీతికి దూరంగా ఉంటూ పాలన కొనసాగిస్తామని అధికారంలోకి వచ్చిన ఆప్ నేతలు విలాసవంతమైన జీవితాలను గడుపుతూ ప్రజా ధనాన్ని దోచుకుతిన్నారని మండిపడ్డారు. ప్రజలను మాత్రం బిచ్చగాళ్లలో మార్చారని విమర్శించారు. అధికారంలోకి రాకముందు సాదాసాదీ జీవితం గడిపిన ఆప్ ఎమ్మెల్యేలు అధికారంలోకి వచ్చాక అనూహ్యంగా ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు.

## ప్రతి మహిళకూ 2,500...

ప్రజా గొంతుక డెస్క్ పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి ప్రతాక స్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల సమరంలో దిగాయి.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన ఢిల్లీలోని అర్హులైన ప్రతి మహిళకూ 2,500 రూపాయలు అందుతాయని మోదీ పేర్కొన్నారు. వార్షిక ఆదాయం 12 లక్షల వరకు ఉన్న వేతన జీవులకు పన్నుల నుంచి మినహాయించిన విషయాన్ని ప్రస్తావించారు.



# వరంగల్ నగరానికి మొండి చేయి

బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



కంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వరంగల్ నగరానికి మొండి చేయి చూపారు.బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి ప్రయోజనం లేదు.బీసీ,మైనారిటీల జనాభాలకు అనుగుణంగా నిధులు కేటాయించలేదు.వరంగల్ నగరంలోని మామునూరు ఎయిర్ పోర్టు,కాకతీయ మెగా టెక్స్టైల్ నగరంలోని భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం దారుణం అని అన్నారు.

# వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ నెట్టు అందించిన గుర్క శ్రీకాంత్ యాదవ్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



క్రీడా ప్రోత్సాహానికి మద్దతుగా, యువ క్రీడాకారులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు గుర్క శ్రీకాంత్ యాదవ్ తనవంతుగా వాలీబాల్ నెట్టు అందించారు. క్రీడల్లో రాణించేందుకు సరైన సదుపాయాలు ఎంతో అవసరమని భావించి, ఆటగాళ్లకు సహాయంగా ఈ గొప్ప చర్య చేపట్టారు.ఈ సందర్భంగా ప్రాంత యువ క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడా ప్రియులు పాల్గొని శ్రీకాంత్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా అభివృద్ధికి ఇటువంటి సహాయ సహకారాలు ఎంతో ప్రేరణనిస్తాయని, మరింత మంది యువ క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకుని మెరుగైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడా అభివృద్ధికి పాటుపడుతున్న గుర్క శ్రీకాంత్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు!

# శభాష్ పల్లి లో పుస్తె మట్టెలు అందజేసిన నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 2:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, శభాష్ పల్లి గ్రామానికి చెందిన గుండె సునీతా కూతురు భవాని పెళ్లికి శభాష్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ద్వారా అందచేసిన పుస్తెమట్టెలు అందచేసిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్త, తమ కూతురు వివాహానికి పుస్తె మట్టెలు అందచేసిన నవీన్ గుప్తకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేసిన కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, అయ్యగారి యాదగిరి, అయ్యగారి ప్రశాంత్ , అయ్యగారి నర్సిములు, గంటా నర్సిములు, వినోద్ , కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నాం

వరంగల్ జిల్లా 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకోట్ల యాకుబ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశానికి నికార్సైన కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేంద్రరెడ్డి హాజరైనట్లు వచ్చిన నిరాధారణమైన ఆరోపణలను ఖండిస్తున్నట్లు వరంగల్ 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ తెలిపారు.ఈ సమావేశం జరుగుతున్న సమయంలో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి వెంటే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఉన్నారని తెలిపారు.రానున్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో నాయిని రాజేందర్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం లభిస్తున్న నేపథ్యంలో తప్పుడు ప్రచారాన్ని చేస్తూ ఆయన పై బురదల్ల జల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తూ వారి ప్రతిష్టను భంగం కలిగిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నట్లు కలకోట్ల యాకూబ్ తెలిపారు.



# రైతుల ఆశలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)

ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ఉత్త మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ విమర్శించారు.అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ సంక్షేమ పథకాలు అందించకుండా మాయమాటలు చెబుతుందని విమర్శించారు.జనవరి 26 న ప్రతి ఒక్కరికి రైతు భరోసా డబ్బులు పడుతున్నాయని తెలిపి డబ్బులు మండలానికి ఒక గ్రామం చొప్పున వేసి మిగతా గ్రామాలకు పంగనామలు పెట్టారని అన్నారు.ప్రజల దృష్టిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఫెయిల్యూర్ అయిందని విమర్శించారు.రైతులకు ఆశపెట్టి అవస్థలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బిఆర్ఎస్ నాయకులను గెలిపిస్తారని అన్నారు.





# పరకాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):

పరకాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి కొద్దిరోజుల క్రితం మృతిచెందడంతో ఆదివారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట పరామర్శించిన వారిలో మాజీ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# యువత క్రీడారంగంలో రాణించాలి. క్రీడాకారునికి ప్రోత్సాహం అందజేసిన నవీన్ గుప్త.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 2 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన గుణగారి రాములు కుమారుడు గుణ గారి తారక్ నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం తో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తికరపరచాలని క్రీడల వల్ల మనోధైర్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయని అన్నారు యువతను ప్రోత్సహించాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్,గౌరీశంకర్,ప్రభు లింగం గౌడ్,వజ్జ శీను,మల్లేష్ యాదవ్,మైనార్టీ యువ నాయకుడు, షేక్ అలీ,శేషని ఆంజనేయులు, లస్కర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ఆగ్రహం

**“బడ్జెట్ కాదది.. ప్రజల చెవిలో కమలం పువ్వు !”కేంద్ర బడ్జెట్‌పై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్రంగా స్పందించారు.**

**ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో**






“ఇంత అన్నారు.. అంత అన్నారు.. ఇప్పుడేమంటారు?” అంటూ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, డీకే అరుణ లను ప్రశ్నించారు. “ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే ప్రాధాన్యమా? మీ పాలన ఉంటేనే పట్టించుకుంటారా?” అంటూ కేంద్రం తీరుపై మండిపడ్డారు.తెలంగాణను విస్మరించిన బడ్జెట్”విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేసినా, బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. తెలంగాణ విభజన సమయంలో చేసుకున్న ఒప్పందాలను సైతం గౌరవించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు సరైన నిధులు కేటాయించకుండా, గతంలో కంటే తక్కువగా నిధులు కేటాయించడం దారుణమని విమర్శించారు.“కార్పొరేట్ అనుకూల బడ్జెట్”ఈ బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని, బడుగు, బలహీన వర్గాలను పూర్తిగా పక్కనపెట్టారని ఆరోపించారు. “చిన్న రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపరచి, ఆధిపత్యం చలాయించడమే బీజేపీ లక్ష్యం” అని వ్యాఖ్యానించారు.“తెలంగాణకు అన్యాయం %-% బీజేపీ సమాధానం చెప్పాలి!”“తెలంగాణ ప్రజలు నమ్మి బీజేపీకి ఎనిమిది ఎంపీ సీట్లు ఇచ్చారు. కానీ ఏమి చేశారో చెప్పాలి. ప్రజలు గమనిస్తున్నారు. త్వరలో బీజేపీ మూల్యం చెల్లించక తప్పదు.” అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి భారీగా పన్నులు కేంద్రానికి వెళ్తున్నా, రాష్ట్రానికి రావాల్సిన మద్దతు మాత్రం లేకపోవడం దారుణమన్నారు. “కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్ర సహకారం లేకున్నా అభివృద్ధి చేస్తాం. కానీ బీజేపీ తన వైఖరి మార్చుకోకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారు.” అని స్పష్టం చేశారు.“ఇంద్రమ్మ ఇళ్లకు ఒక్క రూపాయి కూడా కేటాయించని కేంద్రం, ఇప్పుడు వాటి పేరును తొలగించాలని చూస్తోంది. ఇది హాస్యాస్పదం.”నైపుణ్య అభివృద్ధికి మద్దతు %-% జీవన్ రెడ్డి హామీవిలేకరుల సమావేశంలో ఎంఎస్ఎన్ పరిశ్రమ అధినేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి మాట్లాడుతూ, “చదువుకున్న యువతకు నైపుణ్యాలు పెంచి పారిశ్రామిక ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నా వంతు సహాయం చేస్తా” అని ప్రకటించారు. “షాద్ నగర్ అభివృద్ధికి నేను కీలక పాత్ర పోషిస్తా.” అని హామీ ఇచ్చారు.“ఉత్తుత్తి ప్రచారాలేవీ నమ్మొద్దు” %-% ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారని, ప్రత్యేక సమావేశాలు పెట్టుకున్నారని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. “ఇది ప్రతిపక్షాల దుష్ప్రచారం. సమస్యలు చర్చించుకోవడం పాలనలో భాగమే. కాంగ్రెస్‌లో అంత స్వేచ్ఛ ఉంది.” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, వెంకటరామిరెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, రఘు, బాలరాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 2 :



మెదక్ జిల్లా. శివంపేట మండల మాజీ జెడ్పిటిసి కమలా ఫుల్ సింగ్ కూతురు ప్రీతి %ఛ%దీపక్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్ మరియు బిజిఆర్ యువసేన సభ్యులు కుమ్మరి నాగరాజు,బండారి సాయి కిరణ్,బండారి ఆంజనేయులు, గుర్రాల భూపాల్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు

## అటవీశాఖ అధికారి పదవి విరమణ.

శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన బండారి గంగాధర్.మెదక్ జిల్లా.శివంపేట మండలం,



పిల్లుట్ల గ్రామానికి చెందిన బిసి రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ప్రభుత్వ అటవీ శాఖ అధికారిగా సేవలందించి పదవి విరమణ చేయుచున్న శ్రీ గడ్డం సత్యనారాయణకు శాలువాతో సత్కారం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ ఇకపై మీరు ఆయురారోగ్యాలతో కలకాలం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి బొమ్మల మైసయ్య, బిజిఆర్ అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు,బిజిఆర్ యువసేన యువ కిరీటం బండారి సాయి కిరణ్,బండారి ఆంజనేయులు,గుర్రాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా భారత్ ఆధ్వర్యంలో 5కె,10కె,21కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :



– సేవా భారత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం ఉదయం జరిగిన రన్ ఫర్ గర్ల్ చైల్డ్ 5కె, 10కె, 21కె రన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు రన్ కె లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడ పిల్లల సంరక్షణ మన అందరి భాధ్యతని మంత్రి అన్నారు. గత తొమ్మిది సంత్సరాలుగా సేవా భారతి వారు ఇటు వంటి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున సాఫ్ట్ వేర్ ఉద్యోగులు పాల్గొనడం పై మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పురస్కార్ అవార్డుకు ఎంపికైన రామకృష్ణాపూర్ కరాటే కోచ్ జూల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

రామకృష్ణాపూర్ పట్టణం నివాసి జూల శ్రీనివాస్ కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పురాస్కార్ అవార్డు దక్కించుకున్నారు ప్రతి సంవత్సరం 2000 మంది విద్యార్థిని విద్యార్థులకు కరాటే శిక్షణ మరియు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను అందజేస్తున్నారు ఇలా 20 సంవత్సరాల అనుభవం కలిగిన కరాటే కోచ్ శ్రీనివాస్ ని కేశవ్ కరాటే అకాడమీ ఇండియా వారు గుర్తించి జుల శ్రీనివాస్ కి గత నెల 21వ తారీకు హైదరాబాదులో కేశవ్ కరాటే అకాడమీ ఇండియా వారు బిర్లా టెంపుల్ ఆడిటోరియంలోమార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డును అందజేశారుఈ కార్యక్రమంలో శ్రీలంక, బంగ్లాదేశ్, సౌత్ అరేబియా, క్రీడాకారులు మాస్టర్లు పాల్గొన్నారు..కోచ్ జూల శ్రీనివాస్ ని డిస్టిక్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ మంచిర్యాల ప్రెసిడెంట్ విజ్జిగిరి రవి జనరల్ సెక్రటరీ మాటూరి శివమహేష్ ట్రెజరర్ ఎనగందుల వెంకటేష్ అభినందించారు.



## యువతకు క్రికెట్ కిట్ అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 2:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పోతుల బొగుడ గ్రామానికి చెందిన యువకులకు శివంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామి రెడ్డి క్రికెట్ కిట్టు అందజేయడం జరిగింది. యువకులను క్రీడల వైపు దృష్టి సహకరించే విధంగా 15వేల రూపాయలు విలువగల క్రికెట్ కిట్ అందజేశారు. యువత క్రీడారంగములో రాణించి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని యువతకు నిషానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న ఆలయంలో మీనాక్షి చౌదరి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సాధారణంగా సినిమా హీరోలు, హీరోయిన్లు ఎక్కడికైనా వెళుతున్నారంటే తోడుగా కుటుంబ సభ్యులు లేదా బాడీ గార్డులు కచ్చితంగా ఉండాల్సిందే. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే దేవాలయాలకు వెళ్లినప్పుడు ఎంతో హడావిడి చేస్తుంటారు. అయితే ఈ టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ మాత్రం ఎవరికీ తెలియకుండా ఎలాంటి హడావిడి లేకుండా శ్రీశైలం మల్లన్నను దర్శించుకుంది.ముద్దుగుమ్మ,సినీనటి, సంక్రాంతికి వచ్చేస్తున్నాం ఫేమ్ మీనాక్షి చౌదరి శ్రీశైలంలో మిల మిల మెరిసిపోయారు.శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు.మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం భ్రమరాంబ దేవికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.పలువురు భక్తులు ఆమెను గుర్తించి సెల్ఫీలు తీసుకున్నారు. ఆ తర్వాత పాతాళ గంగ బోట్ లో మీనాక్షి షికారు చేశారు.శ్రీశైలం ప్రకృతి అందాలకు పరవశించిపోయారు.ఎవరికి తెలియకుండా రావడంతో ఎలాంటి హడావుడి లేదు.ప్రస్తుతం మీనాక్షి శ్రీశైలం ఆలయ పర్యటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. సంక్రాంతికి వచ్చేస్తున్న సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల్లో పాపులర్ అయిన సంగతి తెలిసిందే.



## మల్లికార్జున జాతర ఉత్సవానికి 20వేల విరాళం అందజేసిన వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 2:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,పాంబండ గ్రామంలో ఈనెల 23న నిర్వహించే శ్రీ మల్లికార్జున జాతరకు యాదవ్ సంఘానికి 20,000 వేల రూపాయలు అందజేసిన శివంపేట పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణ్ భాను శ్రీధర్ పాంబండ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## కొంతన్ పల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్.

కీర్తిశేషులు చింతల మహేందర్ రెడ్డి జ్ఞాపకార్థం.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 2:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో కీ”శే చింతల మహేందర్ రెడ్డి గారి జ్ఞాపకార్థం సందర్భంగా వారి యొక్క జ్ఞాపకాలను స్మరించుకుంటూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి మరియు అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ జంగం దేవలింగం,గుండు శంకర్,పంబాల కృష్ణ, ఐ ఎన్ టి యు సి డిస్టిక్ ప్రెసిడెంట్ ఆకుల నర్సింలు,మరియు టీం సి కె ఆర్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం...

కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విస్లావత్ బన్ని...
ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ )02/02/25.



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కెబిఎస్ రక్తనిధి కేంద్రంలో గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి విస్లావత్ బన్నీ రక్తదానం చేయడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరాలలో ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి భారత దేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచానికి తెలియజేసి గర్వకారంగా నిలిచిన విస్లావత్ బన్నీ ఈ రోజు రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని,ఎవరెస్టు శిఖరం ఎక్కాలనే ఆకాంక్ష నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,నిర్వాహకులు జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.



## బడ్జెట్ పత్రులను దగ్ధం చేసిన సిపిఎం

వలిగొండ ఫిబ్రవరి 2. ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు.

ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో అంబానీ ఆధాని.తయారుచేసిన ఈ బడ్జెట్ కార్పోరేటర్లకు అనుకూలంగా. కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని సిర్పంగి స్వామీ విమర్శించారు కేంద్ర బడ్జెట్.ను వ్యతిరేకిస్తూ వలిగొండలో బడ్జెట్ పత్రులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి మెరుగు వెంకటేశం గర్దాసు.నరసింహ బూడిదే మణమ్మ వేముల లక్ష్మయ్య యాదగిరి మాదుగుల వెంకటేశం పోలేపల్లి స్వామి బూడిద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నెట్ బాల్ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) కి ఎంపికైన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి :02

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో కూడా ప్రతిభ చూపిస్తూ తమ పాఠశాలకు గుర్తింపుని తెస్తున్నారు, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు జే సుప్లవి రాజ్, ఎస్.కె రిజ్వాన లు గత రెండువారాలుగా మహబూబ్ నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగిన నెట్ బాల్ క్రీడాకారుల క్యాంపులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇండియన్ ఒలంపిక్స్ కి ఎంపికైనట్లుగా సెయింట్ జోసెఫ్ హైస్కూల్ హెచ్ఎం సిస్టర్ లలిత తెలిపారు, ఫిబ్రవరి ఆరో తారీకు నుంచి 15వ తారీఖు వరకు ఉత్తరాఖండ్ లో జరిగే నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) లో పాల్గొంటారని తెలిపారు, నేషనల్ గేమ్స్ కి సెలెక్ట్ అయిన జె సుప్లవీ రాజ్ ,ఎస్కే రిజ్వాన లను సెయింట్ జోసెఫ్ పాఠశాల హెచ్ఎం సిస్టర్ లలిత, సిస్టర్ మతీన, సిస్టర్ క్లారా, పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ మరియు సెయింట్ జోసెఫ్ హై స్కూల్ అధ్యాపక బృందం అభినందించారు.



# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతుకల ప్రదర్శన వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల కేంద్రంలోని 41వ డివిజన్ ఉర్సు-ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ ఆధ్వర్యంలో లక్షల డప్పులు,వేల గొంతుకల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కోట రాజు మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏండ్ల కాలంలో ఎంతోమంది అనగారిణ బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ, ఒంటరి మహిళ వితంతువులకు,వికలాంగులకు పెన్షన్ సౌకర్యం వస్తుందంటే కేవలం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందని వెల్లడించారు.మాదిగ ఉపకులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎవ్వరూ వర్గీకరణ చేయకముందే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్న సందర్భంగా ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులు,వేల గొంతుకల మాదిగల మహాయుధ భేరిని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలేపాక జనార్దన్,మైదం సుదర్శన్,కలకొట్ల రమేష్,ఈదుల బిక్షపతి,ఈదుల రమేష్,ఈదుల ప్రమోద్,మంద బాబురావు,గాదె ప్రవీణ్,కలకోట్ల యాకూబ్,గాదె రవీందర్,పోలేపాక బబ్బులు,ఎర్ర వినయ్,గద్దల కుమారస్వామి మాదిగలు పాల్గొన్నారు.

# సంతకు వచ్చిన నిరుపేద ఆదివాసుల ఆకలి తీరుస్తున్న"డా"లయన్ నీలి ప్రకాష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 166 వ వారం కార్యక్రమంలో భాగంగా చి" చుప్పల గోప్తి జన్మదినోత్సవం సంధర్భంగా వారి కుటుంబ సభ్యులు పంపిన 5,500/- వితరణతో చర్ల రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 200 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో అన్నార్తులందరికీ కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి అరటిపండ్లు ఉచితంగా పంపిణీ చేశారు.గత 30 వారాలుగా వారు ఈ విధంగా వారాంతపు అన్నదానం కార్యక్రమాల్లో ఉచిత అరటిపండ్లు పంపిణీ చేస్తూండడం గమనార్హం ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదలకు ఈ విధంగా సేవలందించడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి, తమ శుభకార్యాలను జ్ఞాపకార్థ కార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నదాతలు గూడూరి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు,పరిటాల రమణ మాష్టారు,ధనుకొండ చిన్నారి, దొడ్డి సూరిబాబు,ముమ్మనేని అరవింద్,శిరిపురపు శివ,కొంగూరు నర్సింహారావు,దొడ్డ ప్రభుదాస్, కొమరవరపు రవి,పాశికంటి సంతోష్, ఉమ్మలేటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో శ్రీ విద్యా విద్యార్థిని సత్తా..






ప్రథమ ర్యాంక్ సాధించిన శ్రీజ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన శ్రీజ
ప్రజాగొంతుక (పాపన్న పేటజనవరి 2)

రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్న పేట శ్రీ విద్య స్కూల్ విద్యార్థిని ప్రథమ ర్యాంక్ సాధించింది. హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఇందులో 600 పాఠశాలకు చెందిన 780 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నారు... స్టార్ జూనియర్ క్యాటగిరిలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 71 పాఠశాలలు 142 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా శ్రీ విద్యా పాఠశాల విద్యార్థిని శ్రీజ మొదటి ర్యాంక్ సాధించింది. అలాగే జూనియర్ లెవెల్ పరీక్షలో షి జ తనహి, సీనియర్ లెవెల్ లో అష్ష... రాష్ట్ర స్థాయి పరీక్షలో పాల్గొనగా వారు కన్సలేషన్ బహుమతి సాధించారు....రాష్ట్ర స్థాయి లో జరిగిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ర్యాంక్ సాధించిన శ్రీజ ను పాఠశాల ప్రినిపల్ రవీందర్ గుప్తా..కరస్పాండెంట్ నీలకాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు స్రవంతి, ప్రియాంక, దుర్గ, ఉపాధ్యాయ బృంద0 ను అభినందించారు...

# రాహుల్ గాంధీ, సోనియా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి.నూప రమేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కార్యాలయం బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా పాహీం అధ్యక్షతన జరిగిన సమావేశం లొ చర్ల మండల బీజేపీ అధ్యక్షులునూప రమేష్ మాట్లాడుతూ భారత పార్లమెంట్ లో ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ని ,కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా,పూర్ లేడీ అని,తనయుడు రాహుల్ బోరింగ్ స్పీచ్ అని అవమానించడం,దౌర్భాగ్యం,పార్టీలు వేరైనా,వారు ఈ దేశానికి ప్రథమ పౌరురాలు వారిని గౌరవించడం అందరి బాధ్యత,అటువంటిది బాధ్యత గల భారత పార్లమెంట్ సభ్యులు అయి ఉండి అలా వ్యాఖ్యానించడం వారికి ఈ దేశ సర్వోన్నత స్థానం పై ఎంత గౌరవం ఉందో అర్థమవుతుంది. అయినా వారి పార్టీ రాష్ట్రపతి,ప్రధానులనే అవమానించిన వారికి ఇది పెద్దవిషయం కాదు కానీ ఆ పార్టీలో ఉన్న గిరిజన నాయకులు,కార్యకర్తలు ఆలోచించాలి?జరుగుతున్న ఎన్నికల్లో పరాజయం వారికి అసహనం కలిగించవచ్చు కానీ వారి అసహనం దేశ సార్వభౌమత్వం పైన చూపించడం దేశాన్ని అగౌరవ పరచడమే,ఇప్పటికే పలుమార్లు విదేశాలలో దేశప్రతిష్టకు భంగం కలిగించే వాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ, సోనియా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముత్తారపు రత్తయ్య.సాదం లోకనాథం.గూనూరి రమణ.బంద మధు.ముత్తారపు శ్రీనివాస చారి.ఇర్ఫా సుబ్బారావు.కుప్ప మాధవరావు.సంద్రుగొండ వెంకటేశ్వరరావు.బొల్లె నాగరాజు.విశ్వనాథం.తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:02



పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలమైందని, ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించిందని బడ్జెట్ కు నిరసనగా నిడమనూరు మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ,ఆదానీలకు మేలు చేసే విధంగా ఉందని, పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని వారన్నారు. ఆర్ఎస్ఎస్, కార్పొరేట్ శక్తులు దేశ ప్రయోజనాలను,బడ్జెట్ ను తమకు అనుకూలంగా నిర్ణయించే స్థాయికి బిజెపి అధికారంలోని మోడీ ప్రభుత్వం దిగజార్చిందని, వారన్నారు. వ్యవసాయ రంగాన్ని,ఉపాధి రంగాన్ని, విద్య,వైద్యంపై బడ్జెట్లో కేటాయింపు లు జరగలేదని, అత్యధికంగా పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీలో నిధులను పూర్తిగా తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టిందని వారు ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు, కూటమి భాగస్వామ్యపక్షాల రాష్ట్రాలకు తప్ప బడ్జెట్లో కేటాయింపులు మిగతా రాష్ట్రాలకు కేటాయించలేదని, బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చూపించిందని, కనీసం తెలంగాణ పదాన్ని ఎత్తడానికి కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చొరవ చూపలేదని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చెందిన 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి కేటాయింపులు చేయించడంలో చిత్తశుద్ధి చూపలేకపోయారని, వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర నుండి ఒక పైసా కూడా కేటాయింపులు చేయించలేని బిజెపి కేంద్రమంత్రులు, ఎంపీ లవల్ల ఈ రాష్ట్రానికి ఏమి ఉపయోగం అని, అటువంటివారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ప్రజలందరూ తిరస్కరించాలని.. కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజలు గమనించి తెలంగాణ పట్ల వ్యతిరేక మొండివైఖరిని ప్రజలు ఖండించాలని వారి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, వెంపటి మహేష్, లెంకలపల్లి పరిపూర్ణాచారి, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు అందని ద్రాక్ష పండుల కేంద్ర బడ్జెట్

ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము
ప్రజా గొంతుక ఫిబ్రవరి 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట ఎంతో కష్టపడి పని చేస్తున్న శ్రమజీవులకు బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2025బి26 సంవత్సరానికి గాను శనివారం నాడు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో శ్రమ చేసే శ్రమజీవులకు ఉపాధి హామీ కూలీలకు అందని ద్రాక్ష పండులగ బడ్జెట్ ప్రవేశపెట్టిందని,ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలం చేసి,వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసేలా ఉందని.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘమైన అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము అన్నారు.బిజెపి ప్రభుత్వం మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కూడా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ఈ పథకాన్ని ఎత్తివేయడం కోసం కుటిల ప్రయత్నాలు చేస్తుందని అందుకే వ్యవసాయ కూలీలకు కేంద్ర బడ్జెట్లో 2025 -26 సంవత్సరానికి బడ్జెట్ కేటాయించ పోవటం అని ఉపాధి హామీ పథకం లో రద్దు చేయడం కోసమే అని అన్నారు.కరోనా సమయంలో ఎందరో వ్యవసాయ కార్మికులు మరణించిన వారికి సరైన వైద్యం కానీ, ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం కానీ చేయని బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవసాయ కార్మికులను చిన్న చూపు చూస్తుందని ఇప్పటికైనా వ్యవసాయ కూలీలకు కేంద్రంలో న్యాయం జరిగే బడ్జెట్ ప్రవేశపెట్టాలని అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వం విద్యారంగంపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది ఏఐఎస్ఎఫ్


రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ విద్యారంగానికి తీరని అన్యాయం జరిగిందని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కార్పొరేట్ ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తూ, పేద విద్యార్థులకు దూరం చేసే విధంగా బడ్జెట్ రూపొందించిందని ఆయన విమర్శించారు.విద్యారంగానికి మొండిచేయిఆకాష్ నాయక్ మాట్లాడుతూ, "మోదీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా విద్యారంగానికి మొండి చేయి చూపింది. విద్యా రంగానికి కేటాయించిన బడ్జెట్ కేవలం 0.2% మాత్రమే పెంచడం శోచనీయమైన అంశం" అని అన్నారు. 2024-25 బడ్జెట్లో పాఠశాల విద్యకు కేవలం రూపాయలు 500 కోట్ల పెంపు మాత్రమే చేశారు. ఇది దేశంలోని విద్యా అవసరాలకు ఏమాత్రం సరిపోదని ఆయన పేర్కొన్నారు.ఉన్నత విద్యలోనూ నిర్లక్ష్యమే2025-26 బడ్జెట్లో ఉన్నత విద్యకు కేవలం 5% పెరుగుదల కనిపిస్తుందే తప్ప, తగినన్ని నిధులు కేటాయించలేదు. దేశంలో ఉన్నత విద్యను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆకాష్ నాయక్ మండిపడ్డారు. తెలంగాణకు తీవ్ర అన్యాయంగత 10 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా రంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తూ మొండి వైఖరి అవలంభిస్తోంది. రాష్ట్ర విభజన హామీల కింద ప్రకటించిన నవోదయ పాఠశాల, ట్రిబల్ యూనివర్సిటీ, త్రిపుల్ ఐటీ వంటి ప్రాజెక్టులను అమలు చేయకుండా కేంద్రం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికఏఐఎస్ఎఫ్ తరఫున కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకపోతే విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాయని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. తెలంగాణ హక్కుల కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన రవీందర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ఖానాపురం



ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ముస్కు యాకాంబరం - యాకలక్ష్మి కుమారుడు రంజిత్- జయరంజిత వివాహానికి హాజరైన వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి పొదుపుగంటి మధుసూదన్ మాజీ ఎంపిటీసీ బిక్కి లింగమ్మ- మురళి సీనియర్ నాయకులు బండి ప్రభాకర్ నాగేశ్వర్ బుధరావుపేట సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్ నర్సంపేట యువజన కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయి పటేల్ ఖానాపురం మండల్ యూత్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 02,కొండమల్లేపల్లి

చిన్నఅడిషర్లపల్లి కాంగ్రెస్ నాయకుడు ఏడ్ల వెంకటయ్య మృతి చాలా బాధాకరం:- సభ్యులు దూదిపాల వేణుధర్ రెడ్డి గారు. కొండమల్లెపల్లి మండల పరిధిలోని చిన్నఅడి షర్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏడ్ల వెంకటయ్య గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించినా కాంగ్రెస్ నాయకులు %ూజజ% సభ్యులు %ూాజూ% చెర్మన్ %ణతీ% దూదిపాల వేణుధర్ రెడ్డి గారు వారితో %జూ%పల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు, కోట్ల జగదీష్ , అందుగుల లింగయ్య, పిల్లి శ్రీను, అంజయ్య, బద్రి, ఆంజనేలు, సైదులు, దుర్గయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ సర్వే చేశాకే ఇందిరమ్మ ఇండ్లు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం మరోసారి సర్వే చేపట్టనుంది. ఇటీవల గ్రామసభల్లో వచ్చిన అభ్యంతరాలు, కొత్తగా వచ్చిన దరఖాస్తులను మళ్లీ పరిశీలించాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ ఆదేశాలు జారీ చేశారు.మూడు కేటగిరీలుగా దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు మూడు కేటగిరీలుగా విభజించారు. ఎల్%-%1లో సొంత స్థలం ఉండి ఇల్లు లేనివాళ్లు, ఎల్%-%2 లో స్థలం, ఇల్లు రెండూ లేని వాళ్లు, ఎల్%-%3లో అద్దె/రేకులు/పెంకుటిళ్లలో ఉన్నవారిని చేర్చారు. ప్రస్తుతం ఎల్%-%1 విభాగంలో ఉన్న దరఖాస్తుదారులకు ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్ తెలిపారు.

# నియోజకవర్గ యువజన కాంగ్రెస్అధ్యక్షుని జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి



నల్లబెల్లి మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ కాటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భారత్ ఎన్ ఎస్ యు ఐ నల్లబెల్లి మండల అధ్యక్షులు మంద చింటు కొల్లూరి మధుకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యువజన కాంగ్రెసు నాయకులు కృష్ణ మండల రితిష్ తదిరులు పాల్గోన్నారు

# పెబ్బేరు మండలానికి ఎస్సీ సబ్బు ప్లాన్ నిధులు మంజూరు

ప్రజా గొంతుక పెబ్బేరు: పెబ్బేరు



మండలానికి ఒక కోటి 30 లక్షలు ఎస్సీ సబ్బు ప్లాన్ సీసీ సీసీ రోడ్లు డ్రైనేజీలు వ్యవస్థలను నిర్మించుకునేందుకు నిధులను మంజూరు చేసిన గౌరవ ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి కొత్త సూగూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వారు పార్లమెంటు సభ్యులు, మల్లు రవి, గౌరవ ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి, గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ నియోజకవర్గంలో ఈ రోజు జరిగిన పలు వివాహాది శుభకార్యాలలో బీఆర్ఎస్ యువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ పాల్గొని నవదంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన వివాహ బంధం యొక్క పవిత్రతను గురించి మాట్లాడారు,నూతన జీవితం ప్రారంభించిన దంపతులకు ఆనందం, ఆరోగ్యం, సంపద కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుమాజీ సర్పంచులు శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, అమ్రూ నాయక్,బీఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్ గౌడ్, ఆనంద్, రాజు, శంకరయ్య గౌడ్, గుండు అశోక్, రమేష్, వేణు గోపాల్ యాదవ్, కొన్నింటి రాజుయువనాయకులు సందీప్ సింగ్, శ్రీకాంత్, రాజశేఖర్ తదితరులు.ఈ కార్యక్రమంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది, స్థానిక ప్రజలు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సందీప్ జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోదిలా నరేష్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల మాజీ యువజన కాంగ్రెస్ అద్యక్షులు నరిగే ప్రవీణ్ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోర్కాటి నవీన్ కుమార్ మండల నాయకులు పొదిలా సాగర్, కొలుగూరి కరుణాకర్, జెట్టి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిఎచ్ఎస్ కొయ్యలగూడెం లో స్వపరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయులు గా అధికారులు గా రాజకీయ నాయకులు గా అయ్యారు. సపరిపాలన దినోత్సవం లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్వాది దుర్గయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నిజ జీవితంలో కూడా మంచి మంచి లక్ష్యాలు సాధించాలని దానికి కష్టపడి చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంజి నిర్మల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# సోషల్ మీడియా వారియర్ కు అండగా నిలిచినా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)



:18 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ అబ్బుల్ అనారోగ్యం తో రోహిణి ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా ఆసుపత్రి వెళ్లి వైద్య బృందం తో మాట్లాడి అన్ని రకాల సేవలు అందించాలని వారికి సూచించి ఆర్థిక సహాయం చేసి ధైర్యంగా వుండు అన్ని విధాలుగా అండగా ఉంటాను అని హామీ ఇచ్చి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్,18 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బండి ప్రవీణ్- శ్రీలత కుమారుడు అభినయ్ - మృదుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేటనియోజకవర్గ కన్వీనర్ వడ్డపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ చేల్పూరి రాజు,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, యువ మోర్చా జిల్లా నాయకులు అచ్చ దయాకర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, పల్లకొండ శ్రీనివాస్,చిలువేరు అన్వేష్, పొగాకు విగ్నేష్, బత్తుల నాగరాజు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు




# కేంద్ర సహాయ మంత్రి రాందాస్ ఆత్వాలే ను మర్యాదపూర్వకంగా కలిసిన

టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ కేంద్ర మంత్రితో సామాజిక న్యాయం, విద్యపై కీలక చర్చ ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్, కేంద్ర సహాయ మంత్రి రాందాస్ ఆత్వాలేను,మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల హక్కులు, విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలపై వివరణాత్మక చర్చ జరిపారు.భేటీలో చర్చించిన ముఖ్యాంశాలు.ఎస్సీ హాస్టళ్ల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి,పేద, వెనుకబడిన విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాల కల్పన,సామాజిక న్యాయం, సాధికారిత కోసం మరిన్ని కేంద్ర పథకాల అమలు,ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత,ఈ సమావేశంలో టీఎస్ఎస్ఓ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ ఆత్వాలే ఈ విషయాలను ప్రభుత్వ ముందు ఉంచుతానని హామీ ఇచ్చారు.ఈ భేటీ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సమస్యలు ప్రభుత్వ స్థాయిలో చర్చకు వచ్చే అవకాశం లభించిందని ఎం. లక్ష్మీ నివాస్ అభిప్రాయపడ్డారు.

# నేటి నుంచి చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా: ఫిబ్రవరి:02




నేటి నుంచి చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు.... ఆలయ సంప్రదాయం,ఆనవాయితీ ప్రకారం నల్గొండ రామగిరి ఆలయం నుంచి నగరోత్సవ కార్యక్రమంతో మొదలై,ఈ నెల 9 వ తేదిన చెరువుగట్టు,ఎల్లారెడ్డిగూడెం లో గ్రామోత్సవం కార్యక్రమం ద్వారా ముగియనున్న బ్రహ్మోత్సవాలు...

4 వ తేదిన (తెల్లవారితే 5 )స్వామి,అమ్మవార్ల కళ్యాణం...

6 వ తేదిన (తెల్లారితే 7) అగ్నిగుండాల కార్యక్రమం...

7 వ తేదిన (తెల్లారితే 8) దోపోత్సవం, అశ్వవాహన సేవ..

8 వ తేది రాత్రి మహా పూర్ణాహుతి, పుష్పోత్సవం,ఏకాంత సేవలు...

9 న గ్రామోత్సవం తో ఆలయ బ్రహ్మోత్సవాలు ముగింపు....

వారం రోజుల పాటు సాగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ అధికారులు...

# తెలంగాణకు గుండు సున్నా కేంద్ర బడ్జెట్‌పై కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ తీవ్ర విమర్శలు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో తెలంగాణకు తగిన న్యాయం జరగలేదని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం దేశ స్థూల దేశీయోత్పత్తికి 5% వాటా అందిస్తున్నప్పటికీ, బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా పట్టించుకోలేదని మండిపడ్డారు.తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్రం మొండి చేయిమూసి నది ప్రక్షాళనకు నిధులు కేటాయించలేదు.హైదరాబాద్ రెండో దశ మెట్రో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు.రాష్ట్రానికి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు వెళ్తున్నా, తిరిగి రావాల్సిన నిధులను కేంద్రం విడుదల చేయడం లేదని ఆరోపించారు.తెలంగాణకు చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, వారు మోదీ ముందు నిలబడి న్యాయం కోరలేకపోతున్నారని విమర్శించారు.కార్మిక వర్గాలకు తీవ్ర అన్యాయంపినపాక ప్రభాకర్ మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల ప్రజల సంపదను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది" అన్నారు.నిరుద్యోగం తగ్గించేందుకు బడ్జెట్‌లో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని అన్నారు.వికాస రాజ్యం కాకుండా పన్నుల రాజ్యంగా మార్చింది.పన్ను మినహాయింపుల మాటే మార్మోగించడమే తప్ప, మౌలిక అభివృద్ధి పై శూన్యత,ఆదాయపు పన్ను మినహాయింపుపై కేంద్రం గర్వపడుతున్నా, ఇది కేవలం 2-3 కోట్ల మంది మాత్రమే లాభపడే అంశమని అన్నారు.కరోనా తర్వాత తగ్గిన తలసరి ఆదాయాన్ని పెంచే ప్రణాళికలు లేవు.కొనుగోలు శక్తి తగ్గుతున్నా, దానికి పరిష్కారం చూపే చర్యలు తీసుకోలేదన్నారు.వ్యవసాయానికి నిధుల కేటాయింపుపై ప్రశ్నలు"వ్యవసాయాన్ని పెద్ద పీట వేస్తున్నామని చెబుతూనే, హోంశాఖ కంటే తక్కువ నిధులు కేటాయించడం విడ్డూరం" అని వ్యాఖ్యానించారు.డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించలేకపోతున్న ప్రభుత్వం, సామాన్య ప్రజలపై భారం వేస్తోందని అన్నారు."తెలంగాణకు న్యాయం జరగకపోతే, ఉద్యమమే మార్గం"పినపాక ప్రభాకర్ తన వ్యాఖ్యల్లో "తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అయినా ఇప్పటికీ విభజన హామీలు అమలు కావడం లేదు" అన్నారు.నవోదయ పాఠశాల, గిరిజన యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ వంటి హామీలు ఇంకా అమలు కాలేదు.తెలంగాణ ప్రజలను మోసం చేసే బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారు అని హెచ్చరించారు.

## ఇది ప్రజా బడ్జెట్, మిడిల్ క్లాస్ బడ్జెట్ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, "ఇది ప్రజా బడ్జెట్, మధ్య తరగతి వర్గాన్ని దృష్టిలో ఉంచుకున్న బడ్జెట్" అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని, ప్రత్యేకంగా మధ్య తరగతి ప్రజలకు మేలు కలిగే విధంగా రూపుదిద్దుకున్నదని ఆయన పేర్కొన్నారు.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు %-% పెద్ద నిర్ణయం,ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, "12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం సామాన్య ప్రజలకు భారీ ఊరటనిస్తుంద"న్నారు. పన్నుల భారం తగ్గించడం వల్ల మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు.భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది2027 నాటికి భారత్ అమెరికా, చైనా తర్వాత మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు బడ్జెట్ సహాయపడుతుంది అని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ ఆర్థిక స్థితి మరింత మెరుగవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ మహిళలకు 2 కోట్ల రుణం %-% గొప్ప అవకాశంకేంద్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన మహిళలు పరిశ్రమలు ప్రారంభించేందుకు రూ. 2 కోట్లు రుణంగా ఇవ్వడం సామాజిక సమీకరణానికి, ఆర్థిక స్వావలంబనకు దోహదం చేస్తుందని అన్నారు. పేద వర్గాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఇది గొప్ప అవకాశమని ప్రశాంత్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు.ప్రతిపక్షాల విమర్శలు అనవసరం,ప్రతిపక్షాలు బీజేపీ ప్రభుత్వ విజయాలను చూసి ఓర్వలేక బడ్జెట్‌పై విమర్శలు చేస్తున్నాయని, కానీ ఇది దేశాభివృద్ధికి తోడ్పడే బడ్జెట్ అని ప్రశాంత్ ముదిరాజ్ స్పష్టం చేశారు. "ఈ బడ్జెట్ సాధారణ ప్రజలకు, మధ్య తరగతి వర్గాలకు లాభదాయకంగా ఉంటుంది" అని ఆయన అన్నారు.

## బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా. తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు సమాధానం చెప్పాలి..

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



కేంద్ర బడ్జెట్ 2025 -26 లో తెలంగాణకు మరోసారి తీవ్ర అన్యాయం జరిగిందనీ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు అంతంత మాత్రంగానే ఉన్నాయనీ తాగునీటి సాగునీటి ప్రాజెక్టుల ఊసే లేదనీ పెట్రోల్ సుంఖలను పెంచేలా బడ్జెట్ ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.నిరుపేదల వద్ద అత్యధికంగా వసూలు చేసిన జీఎస్టీ బిల్లును దోచి కార్పొరేట్ శక్తులకు అప్పచెప్తున్నారని అన్నారు.నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేలా బడ్జెట్ లేదని ధరలు నియంత్రించే విధంగా లేదని రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్తున్న ఆదాయంలో తిరిగి రాష్ట్రాలకు చెల్లిస్తుంది మాత్రం 22 శాతం ధనవంతులు తీసుకున్న లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని ద్రవ్యోల్బనం పెరుగుతున్న తరుణంలో పేదలపై పన్నులు వేయడం సరైంది కాదని ఆయన అన్నారు.సామాజిక అంశంపై బడ్జెట్ కుదించారని పారిశ్రామిక రంగానికి చాలా వరకు తగ్గించారు.ఇది పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంది బడ్జెట్ లో తెలంగాణ పేరు ఎక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించలేదు కొత్త కార్యక్రమాల పథకాలకు విద్యాసంస్థలకు నిధులు కేటాయించలేదు. ముఖ్యమంత్రి చేసిన వినతులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా విభజన చట్టంలోని అంశాలను అమలు చేయాలని కొత్తగా ప్రతిపాదించిన వాటికి నిధులు ఇవ్వాలని కేంద్రాని కోరింది. ఇందులో మెట్రో రెండోదశకు నిధులు కేటాయింపు ప్రధానమైనది మెట్రో నిధుల విషయంలో కేంద్రంపై రాష్ట్రం ఎన్నో ఆశలు పెట్టుకుంది ఈ నిధుల ద్వారా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా ప్రైవేట్ సంస్థలు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెట్రో రెండో దశను చేపట్టాలని సీఎం ఆలోచన చేశారు. ఈ మేరకు ప్రధానికి వినతి పత్రం కూడా అందజేశారు.రాష్ట్రానికి వచ్చిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్ కు వినతిపత్రం సమర్పించారు. డిపిఆర్ ను రూపొందించి కేంద్రానికి పంపించారు. కానీ ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. బడ్జెట్ లో కేటాయించకుండా నిధులు విడుదల చేయడం అనేది కష్టతరమైన విషయమని నిపుణులు చెబుతున్న పరిస్థితుల్లో కూడా పన్నుల వాటాలో పెంపు లేదు. విభజన చట్టం హామి మేరకు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సి ఉన్నది కానీ దీనిపై ఎలాంటి కదలిక లేదు. దీంతో పాటు పిఎం ఆవాజ్ యోజన ఇళ్లలో రాష్ట్రానికి 20 లక్షల ఇడ్లు కేటాయించాలని సీఎం కేంద్రాన్ని కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని కోరారు. నగరపాలక సంస్థలు ఇతర మున్సిపాలిటీలు అభివృద్ధికి పునర్జీవనానికి స్కిల్ యూనివర్సిటీ ట్రైబల్ యూనివర్సిటీ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఐఐఎం ఏర్పాటు సైనిక్ స్కూల్,నవోదయ విద్యాలయాలు ఇలా కేంద్రాన్ని తెలంగాణ అడిగిన కనీసం స్పందించలేదు. పన్నుల వాటా కేటాయింపులు పెంచలేదు జాతీయ రహదారులు,రైల్వే లైన్ లు,నూతన పారిశ్రామిక కారిడార్ లు డ్రైపోర్టు కు నిధులపై నీటి ప్రాజెక్టుల ప్రస్తావన రాలేదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 15వ వార్షికోత్సవ వేడుకలు

హాజిపల్లి రోడ్‌లోని ఏవి ఫంక్షన్ హాల్‌లో వైభవంగా జరిపిన కార్యక్రమంముఖ్య అతిథిగా పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో )



షాద్‌నగర్ పట్టణంలోని కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కీలక బలం.కాకతీయ పాఠశాలలో విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారు.ఉపాధ్యాయులు విద్యను బోధిస్తారు, కానీ విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చే బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుంది. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో, ఇతర రంగాల్లో కూడా ప్రతిభను చూపించాలి. కాకతీయ స్కూల్స్ విద్యార్థుల భవిష్యత్తు కోసం అద్భుతంగా పనిచేస్తున్నాయి.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు,అందె బాబయ్య,నాగిళ్ళ వెంకటేష్ వంశీ,దినేష్ సాగర్,కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,ఈ వేడుకల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తమ విద్యా విధానంతో విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచేలా పనిచేస్తున్నాయని అందరూ ప్రశంసించారు.

## తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర ప్రొఫెసర్ జయశంకర్

శ్రీ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ 6వ వార్షికోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెలఅన్ని రంగాల్లో రాణించగల సత్తా విశ్వబ్రాహ్మణులకు ఉంది - శ్రీరాములు అందెల ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ 6వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములుని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ.... అన్ని రంగాల్లో రాణించగల సత్తా విశ్వబ్రాహ్మణులకు ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను మరియు తెలంగాణకోసం ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతా చారిని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదని గుర్తుచేశారు.వీరబ్రహ్మేంద్రస్వామి హిందూ ధర్మ రక్షకుడు అని సకల జనులహితం కోరిన గొప్ప సంఘసంస్కర్త అని ఈ సందర్భంగా స్మరించుకుంటూ మనమందరం సమ సమాజం బాటన నడవాలని కోరారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వకర్మ యోజన ద్వారా కులవృత్తుల ప్రోత్సాహకాలు అందించారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో.... బడంగ్ పేట్ కార్పొరేషన్ 1 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1 అధ్యక్షులు బిక్షపతి చారి, బిజెపి సీనియర్ నాయకులు రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బీజేవైఎం నాయకులు పవన్, శ్రీ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ వ్యవస్థాపకులు జంగాచారి, సహాయ వ్యవస్థాపకులు రాజు చారి, అధ్యక్షులు సాయి ప్రశాంత్ చారి, ఉపాధ్యక్షులు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శి సురేష్ చారి, శ్రీనివాస్ చారి, కోశాధికారి వెంకటాచారి, కార్యనిర్వాక కార్యదర్శి ఎస్ బ్రహ్మచారి మరియు విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలి..

జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఫిబ్రవరి/ 2




కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డలో రాపోలు సమ్మయ్య అధ్యక్షతన సమావేశమైన సందర్భంగా సిఐటియు నాయకులు జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024వ సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు ఆటోలలో వెళ్లి కూలి పనులు చేసిన ఇప్పటివరకు కూలీలకు డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలని, లేనియెడల సంబంధిత ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో ధర్నా చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనికి ముడి పెట్టకుండా నిరుపేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాపోలు యాకమ్మ భూలక్ష్మి ఆలకుంట్ల సమ్మక్క ముద్దంగుల సరిత రాపోలు స్వరూప సావిత్ర సమ్మక్క ముద్దంగుల శారద సంపత్ సరిత రాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.



# చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక కేసముద్రం ఫిబ్రవరి/ 2

కేసముద్రం .... ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు గారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 న చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద విక్రమ్ మాదిగ. %మీరా% జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ.%ఎవూా% రాష్ట్ర నాయకులు పోలేపాక శంకర్ మాదిగ.ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ. టిఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ మాదిగ. కేసముద్రం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వల్లందాస్ రవి మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి వల్లందా శ్రీనాథ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంకాల కట్ట మల్లు మాదిగ. కేసంద్రం విలేజ్ అధ్యక్షులు వల్లందాస్ మహేష్ కోరుకొండ పల్లి అధ్యక్షులు మంకాల కరుణాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంకాల సారయ్య. మంకాల వెంకన్న. పెండల రవి. వల్లందాస్ నవీన్.మట్టె సాగరిక తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్ కు మాతృవియోగం

పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్ధన్నపేట మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ కు మాతృవియోగం జరిగింది.వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ మాతృమూర్తి మహ్మద్ మహబూబీ (75) ఆదివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్,నాయకులు నాంపల్లి రవీందర్,గజ్జెల సదయ్య,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,మహిళా నాయకురాలు తీగల సునీత,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర సురేందర్,సంజీవ,రషీద్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పత్రికలు ముందుండాలి

అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన క్రాంతిజ్యోతి దినపత్రిక
క్రాంతిజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్



):పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందంజలో ఉండాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.ఆదివారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో క్రాంతిజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగం నాయకులు మహ్మద్ చోటు,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ క్రాంతిజ్యోతి దినపత్రిక నిజమైన వార్తలను నిర్భయంగా వెలికి తీస్తూ ప్రచురిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతున్న క్రాంతిజ్యోతి దినపత్రిక భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రాంతిజ్యోతి దినపత్రిక ఎడిటర్ ఐత ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాంపల్లి రవీందర్, గజ్జెల సదయ్య,మహిళా నాయకురాలు తీగల సునీత,వలి పాషా,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రి రాందాస్ ఆత్వాలే ను మర్యాదపూర్వకంగా కలిసిన లక్ష్మీ నివాస్

టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్‌కేంద్ర మంత్రితో సామాజిక న్యాయం, విద్యపై కీలక చర్చ ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్, కేంద్ర సహాయ మంత్రి రాందాస్ ఆత్వాలేను,మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల హక్కులు, విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలపై వివరణాత్మక చర్చ జరిపారు.భేటీలో చర్చించిన ముఖ్యాంశాలు.ఎస్సీ హాస్టళ్ల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి,పేద, వెనుకబడిన విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాల కల్పన,సామాజిక న్యాయం, సాధికారిత కోసం మరిన్ని కేంద్ర పథకాల అమలు,ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత,ఈ సమావేశంలో టీఎస్ఎస్ఓ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ ఆత్వాలే ఈ విషయాలను ప్రభుత్వ ముందు ఉంచుతానని హామీ ఇచ్చారు.ఈ భేటీ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సమస్యలు ప్రభుత్వ స్థాయిలో చర్చకు వచ్చే అవకాశం లభించిందని ఎం.లక్ష్మీ నివాస్ అభిప్రాయపడ్డారు.

# సబ్బండ వర్గాలకు సంతోషకరమైన బడ్జెట్ ను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

/చినుకని మల్లేష్ యాదవ్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



సబ్బండ వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని బీజేపీ చౌటుప్పల్ మాజీ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ మూలాలను తెలుసుకోలేక ప్రతిపక్షాలు రాద్ధాంతాలు చేస్తున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి దేశవ్యాప్తంగా క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రాలు స్వయం అభివృద్ధి సాధించడంలో వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఫ్లోరిడ్ రహిత నీటిని అందించడానికి కేంద్రం శ్రీకారం చుట్టిందని తెలిపారు. రైతులు అభివృద్ధి చెందడానికి కిసాన్ క్రెడిట్ కార్డు పరిధి పెంచిందని తెలిపారు. రైతునే రాజుగా చేయాలని కేంద్ర ప్రభుత్వం అభిలాష అని చెప్పారు. హస్తకళ కళాకారులకు కేంద్ర ప్రభుత్వం చేయూతనందించిందని తెలిపారు. తెల్ల బంగారాన్ని పండించే రైతులకు సంతోషకరమైన వార్తను వినిపించారని తెలిపారు.ఇలాంటి బడ్జెట్ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై మోడీ సర్కార్ వివక్ష

-కేంద్రపద్దులో వాటా దక్కకున్న అభివృద్ధి ఆగదు: కెఎల్ఆర్
గ్రామాలకు వచ్చే బీజేపీ నేతలను నిలదీయండి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):



కేంద్ర బడ్జెట్ లో కాంగ్రెస్ పాలిత తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూసినా... అభివృద్ధి, సంక్షేమం ఆగదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న స్కిల్ యూనివర్సిటీ సహ పాలమూరు- రంగారెడ్డి, మెట్రో కారిడార్, ట్రిబుల్ ఆర్ నిర్మాణాల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినా... పట్టించుకోలేదని.విమర్శించారు.కేంద్రపద్దులో రాష్ట్రానికి కనీస వాటా దక్కకపోవటంపై బీజేపీ నాయకులు, కేంద్రమంత్రులు ఇప్పటికైనా స్పందించాలని కోరారు.బీజేపీ చూపుతున్న వివక్షతను రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు అర్థం చేసుకోవాలని కేఎల్ఆర్ కోరారు. ఏ మోఖం పెట్టుకుని వచ్చే పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని కిచ్చెన్న ప్రశ్నించారు.సవతి తల్లి ప్రేమను చూపకుండా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం.మహానగరంగాతీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని కేఎల్ఆర్ అన్నారు.

# కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్)



:గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని,ప్రత్యేక పూజలను నిర్వహించారు.పరకాల నియోజకవర్గ ప్రజల పైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు.అనంతరం ఆలయ చుట్టు పరిసరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి,రానున్న జాతర ఏర్పాట్ల పై సమీక్షించారు.

# రాష్ట్ర ప్రభుత్వం పై వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వ తీరుపై ధర్నా.

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో నాయకులకు కార్యకర్తలకు పిలుపు శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 2:



మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ నాయకులకు, ఎన్ ఎస్ యు ఐ ,యువజన మరియు అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలకు నమస్కారం. రాష్ట్ర ప్రభుత్వముపై వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వం తీరుపై ధర్నా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వముపై కేంద్ర ప్రభుత్వ%శీ% చూపుతున్న వివక్ష మరియు పక్షపాత ధోరణి పై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మరియు పీసీసీ జనరల్ సెక్రటరీ, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి ఆదేశాల మేరకు సోమవారం నర్సాపూర్ %ఇ% రోడ్ లో ఉదయం 10:30 నిమిషాలకు ధర్నా కార్యక్రమం కలదు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

# హలోమాదిగ....చలో హైదరాబాద్..

మహేశ్వరం గడ్డపై మాదిగల మహా యుద్ధభేరిని వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్ష డప్పుల వేల గొంతులో భారీ సంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయడం కొరకై మహేశ్వర మండల కేంద్రంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.... ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగణేష్ మాదిగ మాట్లాడుతూ మహేశ్వర మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులందరూ పెద్ద ఎత్తున బయలుదేరి విజయవంతం చేయాలనిపించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎర్ర నవీన్ మాదిగ జంగయ్య మాదిగ స్వామి మాదిగ పెండ్యాల.బాలరాజ్,స్వామి,అర్జున్,మల్లేష్,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ కప్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన గొండిగ త్రిష కు అభినందనలు.జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మలేషియాలో జరిగిన అండర్ 19 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసి గొండిగ త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పేరును ప్రపంచ వేదికలో నిలబెట్టి, ఈరోజు చివరి మ్యాచ్లో అద్భుతంగా రాణించి బౌలింగ్.బ్యాటింగ్ లో ఉత్తమ ప్రదర్శన ద్వారా ఇండియా టీం అండర్ 19 ప్రపంచ కప్ సాధించడానికి ముఖ్య కారణమై, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచినందుకు గుండిగ త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.జిల్లా ప్రజలందరి తరఫున త్వరలోనే ఆమెను ఘనంగా సత్కరించినున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# మెడికల్ షాపులపై నిఘా ఏది

ఇష్ట రాజ్యాంగ మందుల అమ్మకాలు మామూళ్ల మత్తులో డ్రగ్ అధికారులు
ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక అవసరాల నిమిత్తం భారతీయ విద్యా మండలి ఔషధ నియంత్రణ శాఖ ఆదేశాలు ఇవ్వడంతో గ్రామాల్లో మెడికల్ షాపులకు అనుమతులు ఇచ్చింది వైద్యుల సిఫారసు ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వవలసి ఉన్న మండలంలోని ఉన్న మెడికల్ షాపుల యజమానులు ఇష్టానుసారంగా మందులను అమ్ముతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి మందులను ఔషధ నియంత్రణ శాఖ నిబంధనల ప్రకారం దగ్గు జ్వరం నిద్ర మాత్రలు ఏ మందులైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి ఉండాలి ఎలాంటి డాక్టరు ప్రిస్క్రిప్షన్ లేకుండా వ్యాధిని చెప్పితే ఏదో ఒక మందులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు జలుబు దగ్గు జ్వరానికి తలనొప్పికి కూడా వైద్యుల సూచన లేకుండానే వారికి తెలిసిన మందులను ఇచ్చి రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు వైద్యులు రెండు మూడు రోజులు మందులు రాసిన తగ్గకపోతే పరీక్షలు చేపించి వ్యాధి నిర్ధారణ చేసిన తర్వాత దానికి సంబంధించిన మందులు ఇస్తారు మెడికల్ షాపుల యజమానులు ఇస్తాను సారంగా మందులు ఇచ్చిన అడిగే నాధుడే లేదు కొనుగోలు చేసిన మందులకు రసీదు ఇవ్వవలసి ఉన్న మెడికల్ షాపుల యజమానులు పాటించడం లేదని విమర్శలున్నాయి మెడికల్ ఏజెన్సీలు జనరిక్ మందులను సైతం బ్రాండెడ్ మందులని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఐదు పది రూపాయల గోలీలను మందులను ఎక్కువ ధరలు తీసుకుంటూ రోగుల నడ్డి విరుస్తున్నారు డ్రగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మెడికల్ షాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా నడుస్తుంది ఫార్మాసిస్టులు ఎక్కడ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ షాపుల్లో లైసెన్స్ ఉన్న ఫార్మాసిస్టులు తప్పనిసరిగా మెడికల్ షాపులో ఉండాలి కానీ నిబంధనలు తుంగలో తొక్కి దీపం పెట్టి వెతికిన మెడికల్ షాపుల్లో ఒక్క ఫార్మాసిస్టు కనిపించరు వేరే వ్యక్తుల పేరిట ఉన్న సర్టిఫికెట్లను అద్దెకు తీసుకొని మెడికల్ షాపులను నడిపిస్తున్న పర్యవేక్షించవలసిన డ్రగ్ అధికారులు జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యుల ద్వారా మామూలు తీసుకొని మెడికల్ షాపులను తనిఖీలు చేయడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి మెడికల్ షాపులకు సంబంధించిన మందులను ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేసి రికార్డులను మెయింటెనెన్స్ చేయవలసి ఉన్న ఏ షాపుల్లో నిబంధనలు పాటించడము లేదు ఇప్పటికైనా డ్రగ్ అధికారులు మామూల్లు మత్తు వదిలి మెడికల్ షాపులను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు



# జగద్గిరిగుట్ట లో బిఆర్ఎస్ నానీ పుట్టినరోజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ అంజయ్య నగర్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిరాం (నాని) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయిరాం ( నానీ )మాట్లాడుతూ... జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సందీప్

# భగత్ సింగ్ నగర్ లో జాబ్ మేళా

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్ కమిటీ హాల్ వద్ద కోడి ఆదిత్య ఆధ్వర్యంలో నిర్వహించిన "జాబ్ మేళా" కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ఈ యొక్క అవకాశాన్ని నిరుద్యోగులు సధ్వినియోగ పరచుకోవాలని నిరుద్యోగ యువతను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లారెడ్డి,సదానంద్,128 డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారీ,132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు రాజు,నర్సింహా,తులసి,నార్లకంటి దుర్గయ్య,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,తిరపతి,అరవింద్,సతీష్,వినోద్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# సమాజానికి అవసరమైన చిత్రం " ది అవార్డ్ 1996"

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



.చేనేత కళాకారులపై చిత్రం అభినందనీయందర్శక నిర్మాతలు, నటీనటులకు అభినందనలుది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేసిన సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్ బాబుదేశానికి రైతన్న ఎంత ముఖ్యమో దేహానికి నేతన్న అంతే ముఖ్యం. అలాంటి చేనేత రంగంలో ప్రతిభా వంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం వహించిన చిత్రం " ది అవార్డ్ 1996" . పలు యదార్థ సంఘటన ఆధారంగా మెగా మేజ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి సమర్పణలో చిరందాసు ధనుంజయ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ సురేష్ బాబు చేతుల ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ ఆధ్యంతం వీక్షించిన సురేష్ బాబు దర్శక నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులను అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ది అవార్డు 1996 ట్రైలర్ చాలా బాగుంది. మంచి హృదయంతో ఈ సినిమా తీశారు. చేనేత కళాకారులు, వారి సమస్యలను సమాజానికి చూపించాలనుకోవడం అభినందనీయం. సోషల్ రిలవెంట్ టాఫిక్ ఇది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. అనంతరం చిత్ర యూనిట్ కు సంబంధించిన ఇతర వివరాలను సురేష్ బాబు అడిగి తెలుసుకున్నారు. తమ మూవీ ట్రైలర్ ను సురేష్ బాబు విడుదల చేయడం పట్ల నిర్మాత ధనుంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో అనుభవం ఉన్న నిర్మాత సురేష్ బాబుకు ట్రైలర నచ్చడం, సినిమా గురించి అడిగి తెలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ట్రైలర్ కంటే సినిమాలో ప్రేక్షకులకు ఆకట్టుకునే ఎన్నో అంశాలున్నాయన్నారు. త్వరలోనే ది అవార్డ్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని తెలిపారు. ఈ చిత్రంలో శివరామ్ రెడ్డి, సాయి చందన జంటగా నటించగా బన్నీ అభిరన్ కీలక పాత్ర పోషించారు. ప్రశాంత్ మార్క్ సంగీతాన్ని అందించగా లింగా గౌడ్ సినిమాటోగ్రాఫర్ గా పనిచేశారు. రాజ్ చెన్నూరి, పవన్ ఎడిటింగ్ చేశారు.

# చౌటుప్పల్ ప్రాంత రైతుల పట్ల ప్రభుత్వం సాగునీరు కొరకు దృష్టి పెట్టాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి అధ్యక్షులు మెట్టు.సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన శ్రీశ్రీ అంధోల్ మైసమ్మ దేవస్థానం వద్ద పూజ చేయించి కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. వర్షాలు లేకా తీవ్ర ఎద్దడి లో ఉన్న గ్రామాలకు సాగు నీరు సాధించడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన తిరుగుతూ కరపత్రాలు పంచుతూ రైతులను,రైతు కూలీలను వ్యవసాయం పైన ఆధారపడిన వారందరినీ కరపత్రాల ద్వారా చైతన్య పరచడం జరుగుతుంది. ఈ గ్రామాలు కు వెళ్లి రైతులను చైతన్య పరచడానికి ఒక తాత్కాలిక (హడక్ కమిటీ) ఏర్పాటు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కట్టా భగవంత రెడ్డి తెలంగాణ జలసాధన సమితి (కన్వీనర్) బూడిద జగన్ మోహన్ రెడ్డి కైతాపురం మాజీ సర్పంచ్ గోపి సుధాకర్,దేవలమ్మ నాగవరం మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,కంచరకుంట్ల వెంకట్ రెడ్డి,వెల్మ కృష్ణ రెడ్డి, రుద్రాల యాదగిరి,పన్నాల ప్రతాపరెడ్డి,కొంతం అనంత రెడ్డి,సామిడి బాల్ రెడ్డి,పకీరు రాం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# లక్షల గొంతుకలు వెయ్యి డప్పులు. మరో మంద కృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఆర్ భాగయ్య.

ఊరుఊరు తిరిగి తిరిగి మాదిగ లను ఏకం చేస్తున్న ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య.
కామారెడ్డి ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. 02/02/25.





తాడువాయి మండలంలో మాదిగలను ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు జబ్బుకు దప్పేసుకుని హైదరాబాదుకు లక్ష డబ్బులు విజయవంతం చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ గ్రామం తిరుగుతూ మాదిగలను తరలింస్తూన్నారు, ప్రతి గ్రామంలో నుండి రెండు బస్సులు వెళ్లడానికి ఎంతో కృషి చేస్తున్నారు పట్టుదలతో ప్రతి గ్రామం నుంచి రెండు బస్సులు వస్తున్నాయి హాలో కామారెడ్డి చలో హైదరాబాద్ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి గ్రామము నుండి తరలివస్తున్నారు ఈ తరలించే భాగస్వాములైన మాదిగ బిడ్డలు వెళ్లడానికి ఎంతో సంతోషపడుతున్నారు మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నేషనల్ ప్రెసిడెంట్ బి ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామము నుండి లక్ష డబ్బులు వేయి గొంతులకు ప్రజలను దళిత బిడ్డలు తరలిస్తున్నాం మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగ య్య మాదిగ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న మాదిగ తాడ్వాయి మండల్ మన మాదిగలు లక్ష డబ్బులు వేయి గొంతులు వెళ్లడానికి సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఇందులో పుల్లూరి రాజలింగం, మెట్టు రామచంద్రం, మెట్టు ఎర్ర బల్రాజ్, భక్కొల్ల నర్సింలు పుల్లూరి సత్యం, ఈ రమ్మొల్ల నర్సింలు,బురుగుపల్లి సుధాకర్, పుల్లురి స్వామి ,ఎరుకట్ల రవి, నక్క అరవిందు, రేకులపల్లి రాజశేఖర్, పుల్లూరి రాజు, మెట్టు నారాయణ, లక్ష డబ్బులు వేయి గొంతులు సభకు వెళ్తున్నారు జై మాదిగ జై భీమ్

# బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల శాఖల ఆధ్వర్యంలో ఆదివారం రోజు చీకోటి ఫంక్షన్ హాల్ నందు బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించనైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి మనోహర్ రెడ్డి విచ్చేసి త్వరలో రాబోవు స్థానిక ఎన్నికల్లో గెలుపు కొరకు నేను పూర్తి సమయం ఇచ్చి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని మరియు నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులకు మాజీ మండల అధ్యక్షులను సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో దూడల భిక్షం గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి లింగస్వామి పాలకూర్ల జంగయ్య గౌడ్ గడ్డం నరసింహ ఎం తిరుపతి రెడ్డి పి శ్రీధర్ బాబు ముత్యాల భూపాల్ రెడ్డి దాసోజు బిక్షమాచారి రిక్కల సుధాకర్ రెడ్డి చినుకని మల్లేశం గోషిక నీరజ తడక సురేఖ జి జయశ్రీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన రూరల్ అధ్యక్షులు కరిమికొండ అశోక్ వనం ధనంజయ్ చట్టా కృష్ణ దిండు భాస్కర్ పబ్బు వంశీ, కడవేరు పాండు కడారి ఐలయ్య గట్టు మొగులయ్య చంద్రశేఖర్ రెడ్డి మహిపాల్ రెడ్డి అల్మసిపేట గౌతమ్ ఫకీరు శ్రీనివాస్ రెడ్డి రాధారపు సత్తయ్య లగోని పాండు అమృతం దశరథ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బీసీ గర్జనకు తరలి వెళ్లిన బీసీ నాయకులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జునసాగర్ నియోజకవర్గం: జనవరి: 02



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా,బి సి నాయకులు నల్గొండ ఆంజనేయులు ఆదేశానుసారం హాలియా మున్సిపాలిటీ నుంచి బీసీ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హాలియాలో ర్యాలీ నిర్వహించి వరంగల్ కు తరలి వెళ్లారు. వరంగల్ కు తరలి వెళ్ళిన వారిలో లోకసాని శీను, వనమాల కోటి, చిట్టిమల్ల శివ, మారుపాక మల్లికార్జున్, కంపసాటి సైదులు, నిడిగంటి అనిల్, గుండ్ల సాయికుమార్, కేసాని కిషోర్, బొమ్మ పాల కోటేష్, పొదిల పునీత్, ఎన్సీఎం ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మోసంగిలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండలం మోసంగి గ్రామంలో ఈనెల నాలుగవ తేదీ నుండి ఏడు తేదీ వరకు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్, దేవాలయ భక్తుడు గోలి వెంకటేశ్వర్లు లలిత తెలిపారు ఈ నెల నాలుగో తేదీన తొరనోత్సవం అభిషేకం యజ్ఞం హెూమం పూర్ణహుతి ప్రభల ఊరేగింపు మోసంగి గ్రామ లింగేశ్వర స్వామి భజన బృందం భజనలు కోలాటంలు ఐదో తేదీన స్వామి వారి కళ్యాణం పాలాభిషేకం ఎల్లమ్మ బోనాలు బాలనాగమ్మ వీధి నాటకం ఆరో తేదీన పాలాభిషేకం భజన కార్యక్రమం ఈనెల 7న అగ్నిగుండాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈనెల 5న బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈనెల 6 నుండి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ భక్తుడు వెంకటేశ్వర్లు తెలిపారు



# నూతన వధూ,వరులను ఆశీర్వదించిన

శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల స్టాఫ్ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 2) సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా మోతే మండలం నామవరం స్టేజీ వద్ద గల శ్రీ రామ ఫంక్షన్ హాల్ లో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల హిస్టరీ లెక్చరర్ బెజవాడ నాగేశ్వరరావు, శాంత దంపతుల జ్యేష్ఠ కుమారుడు బెజవాడ కోటి,కోడలు శ్రావణిలా, వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆదివారం ఆశీర్వదించిన శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల లెక్చరర్స్ ఉయ్యాల నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, జె, వెంకట్ రెడ్డి,రేగట్టె మల్సూరు,ఎం, మల్లారెడ్డి తదితరులు హాజరై ఆశీర్వదించారు.



# ఇది భారత బడ్జెట్ కాదు బీహార్ బడ్జెట్

ఎన్.ఎస్.యు.ఐ నాయకుడు గొల్ల జాన్
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పైసా కూడా కేటాయించలేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు.తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ది లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం అడిగిన వాటికి సంబంధించి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు జరగలేదని గొల్లజాన్ మండిపడ్డారు. రాష్ట్రం నుంచి గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ కు కేంద్రం నుంచి తెచ్చింది ఏమీ లేదన్నారు.



# సారీ ఫంక్షన్ లో పాల్గొన్న మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 03(మూడవ)వార్డులో రమణగోని శంకర్ కూతురి సారి ఫంక్షన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎర్రగొని లింగస్వామి యాదవ్, బండమీది ఎల్లప్ప, మాందూరి సురేష్, ఎర్రగొని మల్లేష్, బతరాజు దశరథ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గుర్రంపోడు మండలం తానేదార్ పల్లి గ్రామానికి చెందిన పగిళ్ల అశోక్- కావేరి ల వివాహ మహెూత్సవం ఆదివారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ మహెూత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మాజీ సర్పంచ్ సయ్యద్ మియా,రావుల సైదులు(ఆర్.ఎస్)గౌడ్,షేక్ సయ్యద్ మియా,రావుల శ్రీనివాస్(టీ.ఎస్)గౌడ్,పోలేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మంత్ రెడ్డి ని కలిసిన కొంపల్లి నూతన కమీషనర్ కృష్ణా రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కొంపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా కృష్ణా రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్బంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.హన్మంత్ రెడ్డి నూతన కమీషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసారు.






# ఉత్సాహంగా సాగిన కార్పొరేట్ రిజిస్ట్రాన్ పార్టనర్స్ ఆధ్వర్యంలో రన్ ఫర్ గర్ల్ చైల్డ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

కార్పొరేట్ రిజిస్ట్రాన్ పార్టనర్స్ ఆధ్వర్యంలో బాలికల సాధికారత, కిషోరి వికాస్ కార్యక్రమం పై అవగాహన కల్పించడానికి రన్ ఫర్ గర్ల్ చైల్డ్ రన్ 9వ ఎడిషన్ ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో ఉత్సాహంగా సాగింది.21,10,5 కిలోమీటర్ల విభాగాల్లో నిర్వహించారు. ఈ రన్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగులు,విద్యార్థులు, ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో ఆడపిల్లల సాధికారత కోసం ఉద్దేశించిన కార్యక్రమాల ప్రాముఖ్యతను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ ఉద్యోగినిలు ఎల్.శార్వాణి, అపూర్వ,మారెమ్మ,నీలని,తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రంపై పోరాటానికి బీఆర్ఎస్ కలిసి రావాలి.. ట్యాంక్ బండ్‌పై కాంగ్రెస్ పార్టీ నిరసన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నిరసనకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.ఆదివారం హైదారాబాద్‌లోని ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంపై యుద్ధం ప్రకటించి రాష్ట్రానికి నిధులు సాధించాలని ఆయన వెల్లడించారు. అన్ని పార్టీలు ఏకమై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, కేంద్రంపై పోరాటానికి బీఆర్ఎస్ కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు.దేశాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయ పడుతుంటే.. కేంద్రం మాత్రం రాష్ట్రం పట్ల వివక్ష చూపిందన్నారు. కేంద్రం వివక్షను ప్రజా క్షేత్రంలోనే ఎండగట్టాలని అన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సాయం చేయాలని పలుమార్లు కేంద్రానికి నివేదికలు ఇచ్చిన పట్టించుకోలేదని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, సీనియర్ నేతలు షబ్బీర్ అలీ,చిన్నారెడ్డి, సూర్యాపేట జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి, తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 02, జవహర్ నగర్ ప్రతినిధి.

జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ 28వ

డివిజన్ మదర్ థెరిస్సా కాలనీలో పోయిన ఏడాది విగ్ర ప్రతిష్ట చేసినా రోజునుండి వచ్చిన అనేక భక్తులకు కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లు తుంది, దర్శించండి తరించండి శ్రీ ముత్యాలమ్మ ప్రథమ వార్షిక మహెూత్సవం అహ్వాన పత్రిక స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ వసంత పంచమి సోమవారం తేది 03/02/2025 రోజున ఉదయం 8.గంటలకు గణపతి పూజ పుణ్య హావచనము 10.గంటలకు మూల మంత్ర సహిత లక్ష్మి హెూమం, 11.30.నీ. అమ్మవారి మహా కుంభబి శేఖము, 12.30.ని. అలంకరణ నైవేద్యం, హారతి మంత్ర పుష్పము, తీర్థ ప్రసాదం వితరణ 1.గంటకు అన్న దానం సాయంత్రం 5.30.ని. శ్రీ ముత్యాలమ్మ తల్లి పల్లకి ఉత్సవాము రాత్రి 8.30. గంటలకు ఏకాంత సేవ ఆశీర్వా ఛనము మదర్ థెరిసా కాలనీ వికలాంగుల కాలనీ రేణుక నగర్ శివనగర్ కాలనీ వాసులందరు అమ్మవారికి బోనాలు సమర్పించావాల్సిందిగా మనవి, ప్రజా ప్రతినిధులు నాయకులు సోదర సోదరీ మణులు భక్తులందరు పాల్గొని అర్చకులు ముష్ణం హరి ప్రసాదా చార్య, గుడి కమీటి మెంబర్స్ తెలిపారు.

# శ్రీ కనకదుర్గ దేవాలయంలో జీవ ధ్వజ పూజలు

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 2) సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జీవధ్వజ ప్రతిష్ట మహోత్సవాలు రెండవ రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, కిషోర్ శర్మ శిష్య బృందంతో గణపతి పూజ, పుణ్యాహవాచనం, గోపూజ, అగ్నిప్రతిష్ట, వాస్తు హోమము, మూల మంత్ర అనుష్టానం, చండి పారాయణం, రుద్రహోమం, నిర్వహించారు.నూతన ద్వజం కు జలాధివాసం, ధాన్యాదివాసం,షయ్యదివాసం నిర్వహించారు.అంతకు ముందు మహిళలు పెద్ద ఎత్తున అంబేద్కర్ నగర్ లోని రామాలయం నుండి కనకదుర్గ గుడి వరకు కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఇల్లందుల చంద్రశేఖర్ శర్మ, ఆలయ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ కార్యదర్శి మిర్యాల కొండలరావు కోశాధికారి ముప్పారపు బాబురావు, టీవీ సాగర్ ముప్పారపు నాగేశ్వరరావు, బజ్జూరి శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ, మాడుగుల నవీన్ కుమార్, పాలవరపు శ్రీనివాస్, ఇమ్మడి శెట్టి అయ్యప్ప , నోముల శ్రవణ్ కుమార్ వీరబోయిన వెంకటేశ్వర్లు కూతురు శ్రీనివాస్, పోశం వెంకటేశ్వర్లు మహేందర్,కక్కిరేణి చంద్రశేఖర్ కర్నాటి నాగేశ్వరరావు,బోనాల నాగరాజు, వెన్న సురేష్,శ్రీరంగం శ్రీనివాస్, మోషెట్టి. శ్రీనివాస్,గొట్టిముక్కుల రవికుమార్,బూడిద శ్రీశైలం,బజ్జూరి దయాకర్, పైడిమర్రి రమేష్, మొరిశెట్టి వెంకటేశ్వర్లు,కందిమల్ల సత్యనారాయణ, రంగినేని మాధవరావు,చల్ల వెంకన్న,కోమల్లపల్లి శ్రీనివాస్,ఈగ సంపత్,వనమా శ్రీనివాస్,బాంబుల శరత్ సింగ్,గజ్జి కృష్ణయ్య,మెంతబోయిన లింగరాజు,గుండా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నిరుద్యోగుల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఎల్లయ్య కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



డప్పు కళాకారుడు పాముల. వెంకటేష్ తండ్రి పాముల. యల్లయ్య సంస్మరణ కార్యక్రమం లో పాల్గొన్న సూర్యాపేట జిల్లా కళాకారులూ. పాటలతో నివాళులు అర్పించి, వెంకటేష్ కి మనోధైర్యం కల్పించి ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం-సూర్యాపేట జిల్లా తరుపున 5000 రూపాయల ఆర్థిక సహాయం అందివ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నకిరెకంటి చిరంజీవి,చెరుకు శైలేందర్,మల్లెపాక లింగయ్య, ఆకారపు ఉపేందర్,పోలంపల్లి వినయ్,పాల్వాయి అజయ్, ఉప్పలయ్య,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# శ్రామిక నగర్ కాలనీ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 02, ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రామిక నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఇస్రామిక నగర్ లో ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటుచేసిన శ్రామిక నగర్ కాలనీ ముఖద్వారాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, అనంతరం కాలనీలో పాదయాత్ర చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. శ్రామిక నగర్ కాలనీలో ఉన్న సుమారు 18 వందల గజాల స్థలంలో రాళ్లు గుట్టలు ఉన్నాయని వాటిని తొలగించి కాలనీ అభివృద్ధికి పార్కు మరియు దాంట్లో కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని శ్రామిక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రణాళికబద్ధంగా పార్కు స్థలం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు అమీరుద్దీన్, భాగ్యనందరావు, సందీప్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మొహమ్మద్ గౌస్ భాయ్, అబ్దుల్ హమీద్, కొంతం శ్రీనివాసరావు, హేమంత్ కుమార్, అబ్దుల్ రెహమాన్, షేక్ కరీం, కొండయ్య, రామ్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకించండి.

అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య. ఏఐఏ డబ్ల్యూ ఎఫ్. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న.

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 2) సూర్యాపేట:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లు పెట్టుబడిదారులకు. ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉందని. పేద మధ్య తరగతి ప్రజలకు.. కార్మిక. రైతు. వ్యవసాయ కూలీలకు. పూర్తిగా విరుద్ధంగా ఉందని వెంటనే దీనిని సవరించి. బడ్జెట్ని పేద మధ్యతరగతి వర్గాల ప్రజల కోసం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని .అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య. ఏఐఏడబ్ల్యూఎఫ్. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. వరికుప్పల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు కార్మికులకు. రైతులకు. వ్యవసాయ కూలీల. మనుగడకు ఆటంకంగా మారిందని మొత్తం సేవా రంగం కుదేలు అయిపోయిందని విద్యా వైద్యం ఉపాధి కరువై కార్మికులకు కనీస వేతనాలు అందక అల్లాడిపోతున్నారని. దేశ సంపదనంతా కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు .దోచి పెడుతూ బడ్జెట్లో కూడా వారికి పెద్ద పీట వేయడం సరైంది కాదని. రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ. పేదలను మరింత పేదలుగా. కృంగిపోయే విధంగా. ధనికులకు పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని .ఈ విధానాన్ని వెంటనే నిలిపివేసి బడ్జెట్ ఫలాలు శ్రామిక వర్గాలకు మేలు చేసే రకంగా ఉండేలా సవరణలు చేయాలని వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాలాజీ లేఔట్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్



నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను గాజులరామారం బాలాజీ లేఔట్ అపార్ట్మెంట్ ప్రజలు కలిసి వారి లేఔట్ లో ఉన్న సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ కు వివరించారు..అనంతరం వారు సానుకూలంగా స్పందించి.. సమస్యలను పరిష్కరిస్తానన్నారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.అనుక్షణం ప్రజాహితం కోసం... ప్రతిక్షణం ప్రజాశ్రేయస్సు కోసం పనిచేస్తానన్నారు.. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,అంజన్న, వెంకట్,శ్రీనివాసులు,వేణు,రాజు, సుకుమార్,విజయరెడ్డి,కిషోర్ కుమార్, ప్రదీప్,తీర్మాల్,చైతన్య, ఇంద్రసేన రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న.

మెదక్ కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సద్దాం హుస్సేన్



ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట)నిరుద్యోగులకు అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకే తాను పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు సద్దాం హుస్సేన్ వెల్లడించారు. పాపన్నపేట మండలంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉద్యోగ, నిరుద్యోగ,పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఒక మంచి ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు.నిరుద్యోగులకు అండగా ఉంటూ,ఉద్యోగ రూపకల్పనలో ఉంటానని వెల్లడించారు.ప్రైవేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చేదోడు – వాదోడుగా ఉంటూ వారికి ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డుల మంజూరుకి కృషి చేస్తానని పేర్కొన్నారు.తాను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత వచ్చే వేతనాన్ని ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి నిరుపేద ఉపాధ్యాయులకు, నిరుద్యోగ పట్టబద్రుల సంక్షేమానికి వెచ్చిస్తానని వెల్లడించారు. విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చిన తాను రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడి సృష్టిస్తానని వెల్లడించారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# వాల్య నాయక్ తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాగొంతుక,చౌడాపూర్:ఆదివారం రోజున మండల పరిధిలోని వాల్య నాయక్ తండాలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం 10 లక్షల సిసి రోడ్డు పనులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని అ న్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,రాగ్య నాయక్ ,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు శివరామ్ నాయక్,మండల ఉప అధ్యక్షులు నరసింహ నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,వెంకటయ్య గౌడ్,శ్రీశైలం,మోతీలాల్,లోక్య,శ్రవణ్,మాజీ ఉప సర్పంచ్ మోతిలాల్,మాజీ ఉప సర్పంచ్ చందర్,హరిచందర్,రవి, బాలరాజ్,శ్రీను,లావుడ్యా శీను,పాండు, హర్యా తదితరులు పాల్గొన్నారు.

# సిద్దులగుట్ట డైరెక్టర్ గా నియమితమైన వల్లాల సత్యనారాయణకు సన్మానం..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంకొడవటూర్ సిద్దేశ్వర ఆలయం డైరెక్టర్ గా నియమితమైన వల్లల సత్యనారాయణ ను జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి , గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అభినందించి శాలువలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో గోపాల్ నగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా నిలిచిందని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో మండలంలో మా గ్రామం నుండి అధిక మెజార్టీ ఇవ్వడం జరిగిందని, గోపాల్ నగర్ గ్రామాన్ని గుర్తించి గ్రామం నుండి సిద్దలగుట్ట దేవస్థానానికి డైరెక్టర్గా అవకాశం కల్పించినందుకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, నూకల బాల్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే గోపాల్ నగర్ గ్రామానికి సిసి రోడ్ మంజూరు చేయించిన కొమ్మూరి ప్రతాపరెడ్డి ,నూకల బాల్రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, పస్తం పోశయ్య, ఐలయ్య ,నాగభూషణం జనార్ధన్, కళ్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## Name Change, Notice

Borabanda, Allapur

I,CHEEPINAPI SAI BALAJI s/o CHEEPINAPI PRASAD ,aged about 16 years occ,students Residing at house no,14-1-171/B , Tulasi nagar Near Community Hall, Borabanda Kukatpally Mandal, Hyderabad 500018, Medchal malkajgiri Dist Ts.do here by solemnly affirm and state on oath as follows.I Submit that my name is wrongly.Mentioned CHEEPINAP SHANMUKA SAI (Aadhaar no.9789 0134 1626), I Intend to change my name as CHEEPINAPI SAI BALAJI as per asrtology.Therefore, I request the concern authorities To change my name as CHEEPANAPI SAI BALAJI


CHEEPINAPI SAI BALAJI

S/O CHEEPINAPI PRASAD



# సిద్దులగుట్ట దేవస్థాన నూతన పాలకమండలి సభ్యులకు సన్మానం....





ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం,కోడవటూర్ ప్రముఖ పుణ్య క్షేత్రమైన  స్వయంభు సిద్దేశ్వర స్వామి సిద్దులగుట్ట ఆలయ నూతన పాలక మండలి కమిటీ కి  మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగాఘన సన్మానం చేశారు. సిద్దేశ్వరుని ఆలయ నూతన పాలకమండలి చైర్మన్ అముదాల మల్లారెడ్డి,కమిటీ సభ్యులతో కలిసి సిద్దేశ్వరుని దర్శించుకున్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ స్వయంబు సిద్దేశ్వర ఆలయం ఎంతో పుణ్యక్షేత్రమని, ఆలయ అభివృద్ధికి నూతన పాలకమండలి ఎంతోఉపయోగకరంగాదోహదపడుతుందని, ఇకపై నూతన పాలక మండలి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆలయ అభివృద్ధికి పూర్తి సాయ సహకారాలు అందిస్తామని, వారికి స్వయంభూ సిద్దేశ్వర స్వామి ఆశీర్వాదం లభించాలని కోరారు. త్వరలో జరుగుతున్న సిద్దులగుట్ట బ్రహ్మోత్సవా లకు పాలకమండలి పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు నిమ్మ కరుణాకర్ రెడ్డి,మంతపురి రాములు, తిరుపతి రెడ్డి, కాశిరెడ్డి శ్రీనివాస్, పెనిమిల్లి వెంకటేష్, శివరాములు, రావుల బిక్షపతి, రామకృష్ణ, వల్లాల సత్యనారాయణ, రమేష్, బాల భాస్కర్, రాజేష్, మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్,మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, జిల్లా సందీప్, జంగిటి విద్యనాథ్, గిద్దెల రమేష్, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు, భక్తులు పలువురు పాల్గొన్నారు.

